# పత్రిక ప్రకటన - 1

రంపచోడవరం/జనవరి-21: ఏజన్సీ అంగన్వాడీ కేంద్రాల పరిదిలో ప్రమాదకర గర్భినీ స్త్రీలను గుర్తించి వారికి రక్తహీణత లేకుండా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించే భాధ్యత అంగన్వాడీ టీచరు, సూపర్వైజర్లపై ఉందని రంపచోడవరం ఐటిడిఏ ప్రోజెక్టు అధికారి నిషాంత్ కుమార్ పేర్కొన్నారు.

మంగళవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయపు పిఓ చాంబర్లో ఏడుమండలాలకు సంబందించిన ఐసిడియస్ సిడిపిఓలతో సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రతీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో టీముగా ఏర్పడి ప్రమాదకర గర్భినీ స్త్రీలను గుర్తించాలన్నారు. ప్రతీ అంగన్వాడీ సూపర్వైజరు, సిడిపిఓ 10 నుండి 20 మంది గర్భినీ స్త్రీలను గుర్తించి వారిని కేటగిరీ వారీగా వైద్యపరీక్షలు చేయించేందుకు వీలుంటుందన్నారు. ప్రతీ అంగన్వాడీ టీచరుతో పాటూ వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి గర్భిని స్త్రీలను గుర్తించాలన్నారు. గర్భినీ స్త్రీలకు సంబందించిన యాక్షన్ ప్లాన్ తయారుచేసి సమర్పించాలని సిడిపిఓలను ప్రోజెక్టు అధికారి నిషాంత్ కుమార్ ఆధేశించారు. గర్భిని స్త్రీలకు రక్తహీణత ఉండటం వలన కొద్దిగా ఇబ్బంది పడుచున్నారని అందుకు ఐరన్ మాత్రలు, సిరప్ లు ఏర్పాటుచేస్తే బాగుంటుందని ప్రోజెక్టు అధికారికి సిడిపిఓలు ప్రతిపాదించగా ప్రోజెక్టు అధికారి స్పందించి ఎంతమంది గర్భినీ స్త్రీలు ఉన్నది వారిని గుర్తించి ఐటిడిఏ ద్వారా ఐరన్ మాత్రలు, సిరప్ లు అందజేయడం జరుగుతుందని ప్రోజెక్టు అధికారి తెలియజేసారు. అదేవిధంగా ఏజన్సీలోని కొత్త అంగన్వాడీ భవనాలు మంజూరయ్యి మద్యలో ఆగిపోయినవని, ప్రతీ అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, కరెంటు, త్రాగునీరు సదుపాయాలు లేక చాలా ఇబ్బంది పడుచున్నామని సిడిపిఓలు ప్రోజెక్టు అధికారికి తెలియజేయగా వెంటనే ప్రోజెక్టు అధికారి స్పందించి జిల్లా శిశుసంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరుతో ఫోన్లో మాట్లాడి ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు కొత్తవి మంజూరైనవి, కరెంటు ఏఏ అంగన్వాడీ కేంద్రాలకు మంజూరైనవి లిస్టు తయారుచేసి ప్రోజెక్టు అధికారి ఆదేశించారు. గతంలో కట్టిన అంగన్వాడీ కేంద్రాలు సిదిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని సిడిపిఓలు పిఓ దృష్టికి తీసుకురావడం జరిగింది. వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్రోగ్రాం ఏవిధంగా అమలు జరుగుచున్నది ఆరాతీశారు. మహిళా చైల్డ్ ప్రొటెక్షన్ నలుగురు ఐసిడియస్ సూపర్వైజర్లతో ఒక టీము ఏర్పాటుచేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో ఏమేమి గర్భినీ స్త్రీలకు పౌష్టిక ఆహారం పెట్టుచున్నది, రిజిష్టరు ఎప్పటికప్పుడు అప్డేట్ సిద్దం చేయాలని సిడిపిఓలన్ ప్రోజెక్టు అధికారి ఆధేశించారు. దిశ యాక్టుపైన ఐసిడియస్ పరిదిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని సిడిపిఓలను ప్రోజెక్టు అధికారి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజరు జి.వరహాలు, ఎస్వో వెంకటేశ్వరరావు, ఏజన్సీలోని ఐసిడియస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక ప్రకటన - ౨

రంపచోడవరం/జనవరి-21: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయుచున్న మద్యాహ్న బోజన పధకాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను రంపచోడవరం ఐటిడిఏ ప్రోజెక్టు అధికారి నిషాంత్ కుమార్ సందర్శించి విధ్యార్దులతో భోజనం చేసారు.

మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఈ సందర్బంగా ప్రోజెక్టు అధికారి నిషాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం వారానికి ఐదురోజులపాటూ గుడ్లు పాఠశాల విధ్యార్దులకు మధ్యాహ్న బోజన పధకం ద్వారా నాన్యమైన ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ పాఠశాలలో చదువుచున్న విధ్యార్దులకు ప్రభుత్వం ద్వారా పులిహోరా, చక్రపొంగళి తోపాటు పౌష్టిక ఆహారం అందించేందుకు అన్నిచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన అందరికీ పేద విధ్యార్దులు తల్లిదండ్రులమీద బారం పడకుండా పుస్తకాలు, పెన్నులు చదువులకు కావలసిన మెటీరియల్ విధ్యార్దులు కొనుగోలు చేసుకొనేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మఒడి పదకం ద్వారా విధ్యార్దులకు వారి తల్లిదండ్రుల ఖాతాలలో రూ.15000/- పదిహేను వేల రూపాయలు చొప్పున జమచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజన్సీలోని విధ్యార్దులు ఈ డబ్బును సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన చదువులు చదివి ఏజన్సీకి మంచిపేరు తేవాలని ప్రోజెక్టు అధికారి విధ్యార్దులను కోరారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు యం.సరస్వతి, ఏఎమ్వో బి.యస్.ఆర్.కుమార్, హెచ్.యం.కె.వి.వి.సత్యనారాయణదొర, కె.రామారావురెడ్డి, కె.ఆనంద్, పి.డి.కె.భవాని, సిఐ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక ప్రకటన - 3

రంపచోడవరం/జనవరి-21: ఏజన్సీలోని గిరిజన వ్యవసాయ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వ్యవసాయ శాఖ, వ్యవసాయ అనుబంద సంస్థలు కృషిచేయాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రోజెక్టు అధికారి నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.

మంగళవారం వ్యవసాయ శాఖ అనుబంద శాఖలతో స్థానిక ఐటిడిఏ కార్యాలయపు సమావేశపు హాలులో ప్రోజెక్టు అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రోజెక్టు అధికారి నిషాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ గ్రామసచివాలయం పరిదిలోని ఎంతమంది రైతులున్నది లిస్టుతయారు చేయాలన్నారు. ఏడుమండలాల్లో ఎంతమంది అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఉన్నది మండలాల్లో ఏవిదంగా పనిచేయుచున్నది అడిగితెలుసుకున్నారు. ప్రతీ మండల పరిదిలోని వ్యవసాయ రైతులకు వ్యవసాయానికి సంబందించిన కరపత్రలను కూడా అందజేయాలన్నారు. ప్రతీ మండలంలో గ్రామాలకు సంబందించిన రైతుల లిస్టులు తయారుచేసి సమర్పించాలని సంబందిత అధికారులను ప్రోజెక్టు అధికారి ఆధేశించారు. ఈ వ్యవసాయానికి సంబందించిన లిస్టు తయారుచేసేడబ్బుడు గ్రామవాలంటీర్లను కూడా ఉపయోగించుకోవాలన్నారు. రైతులకు అధిక దిగుబడి వచ్చే విధంగా అవగాహన కల్పించే భాధ్యత కూడా వ్యవసాయ అనుబంద శాఖలపై ఉందన్నారు. ఏజన్సీలోని మత్స్యశాఖ ఏవిధంగా అమలుజరుగుచున్నది సంబందిత అధికారిని అడిగితెలుసుకున్నారు. పొలంబడి ప్రోగ్రాం కూడా రైతులకు అర్థమయ్యే రీతిగా తెలియజేయలన్నారు. కెమికల్ వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై రైతులకు కూడా ఏవిదంగా చేయాలని సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. రైతుబరోసా ప్రోగ్రాం ఏజన్సీ ఏడుమండలాల పరిదిలోని ఎంపిక చేసిన గ్రామాలలో రైతుబరోసా అమలుచేసేందుకు రూములు అద్దెకు తీసుకొని అక్కడినుండి మోనిటరింగ్ చేయాలని సంబందిత అధికారిని ప్రోజెక్టు అధికారి ఆధేశించారు. ఏజన్సీలోని 71 గ్రామసచివాలయాల భవనాలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. వచ్చే సమావేశానికి ఎన్ని రైతుబరోసాకు సంబందించిన అద్దెరూములు ఎన్ని తీసుకున్నది లిస్టు తయారు చేసినఎడల ఆ అద్దె ఐటిడిఏ సమకూర్చుతుందన్నారు. అర్హులైన వారందరికి రైతు భరోసా ప్రభుత్వ నిబందనల ప్రకారం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఏజన్సోలోని 7మండలాల్లో రెండవ పంట వేసుకునేందుకు రైతులకు కూడా అవగాహణ కల్పించాలన్నారు. 20ఎకరాల చొప్పున చుట్టుప్రక్కల నీటి సదుపాయం ఉన్న వరి, కూరగాయలు పండించేందుకు సోలార్ ఫెన్సింగ్ ముందుగా పైలెట్ ప్రోజెక్టు గా తీసుకొని ఇది బాగుంటే మిగతా రైతులకు కావలసిన వారికి కూడా ఇవ్వవచ్చని వ్యవసాయ శాఖ అధికారులను ప్రోజెక్టు అధికారి తెలిపారు. సెరీకల్చర్ ఎక్కడెక్కడ వ్యవసాయం చేయుచున్నది ఈ సంవత్సరం సుమారు 100 ఎకరాలలో సెరీకల్చర్ వ్యవసాయం పై రైతులకు కూడా అవగాహణ కల్పించాలన్నారు. ఎక్కడెక్కడ సెరీకల్చర్ షెడ్లు నిర్మించింది ప్రోజెక్టు అధికారి ఆరాతీసారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టర్లు రత్నకుమార్, శ్యామల, ఆత్మ అసిస్టెంట్ డైరక్టరు శ్రీనివాస్ రెడ్డి, ఎస్వో వెంకటేశ్వర్లు, సెరీకల్చర్ అధికారి శ్రీనివాస్, పశుసంవర్దక శాఖ ఏడి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.